# కిక్కిరిసిన మెట్రో రైల్



## ఖైరతాబాద్ స్టేషన్‌లో గేట్లు మూసివేత మెట్రోసిబ్బందితో భక్తులు వాగ్వాదం

**హైదరాబాద్, సెప్టెంబరు 17,ప్రభాతవార్త:** హైదరాబాద్ నగరంలో వినాయక నిమజ్జనం సందర్భంగా నగరంలోని మెట్రోస్టేషన్‌లన్నీ ఫుల్‌గా కనిపించాయి. హుస్సేన్‌సాగర్‌లో జరిగే నిమజ్జన వేడుకలను తిలకించేందుకు వచ్చే భక్తులకోసం ప్రభుత్వం ప్రత్యేక రవాణా సౌకర్యాలు ఏర్పాటు చేసింది. అందుకు బస్‌సర్వీసులు, ఎంఎంటిఎస్ , మెట్రో సర్వీసులను ప్రత్యేకంగా నడిపించింది. ఈనేపథ్యంలో మెట్రో మర్గాల గుండా హుస్సేన్‌సాగర్ వద్దకు చేరుకునే వారి సంఖ్యవేలల్లో ఉండటంతో అన్ని రూట్ల లో మెట్రోలు కిక్కిరిసి పోయాయి. ముఖ్యంగా ఖైరతాబాద్ మెట్రో స్టేషన్ వద్ద విపరీతమైన రద్దీ ఏర్పడింది. రద్దీని కంట్రోల్ చేయలేకపోయిన మెట్రో అధికారులు మెట్రో స్టేషన్ గేట్లను మూసివేశారు. ప్రతి పదినిమిషాలకోసారి మాత్రమే గేట్లను ఓపెన్ చేసి పరిమిత సంఖ్యలో ప్రయాణికులను లోపలికి వదిలారు. దీంతో ప్రయాణికులు మెట్రో అధికారులతో వాగ్వాదానికి దిగారు.



# హైదరాబాద్ వార్త

# భక్తా...వెళ్ళొస్తా



**-వైభవంగా గణేశ్ శోభాయాత్ర -ఇసుకేస్తే రాలనంతగా కిక్కిరిసిన ట్యాంక్‌బండ్, ఎన్టీఆర్ మార్గ్**

**-కన్నుల పండువగా గణేష్ నిమజ్జన వేడుకలు -భారీగా తరలివచ్చిన భక్తజనసందోహం**

**-అడుగడుగునా హోరెత్తిన యువజనోత్సాహం -భక్తజన సంద్రమైన సాగరతీరం**







**హైదరాబాద్, సెప్టెంబరు 17 ప్రభాతవార్త**

**భాగ్యనగరం భక్తజనసంద్రమైంది..జనజాతరై మెరిసింది.. భక్తిభావమై మురిసింది..హుస్సేన్‌సాగరమై ఉప్పొంగింది..ఉవ్వెత్తున ఎగిసింది..ఉత్సాహం ఉరకలేసింది..అలుపెరగని నృత్యమైంది.. అలుపెరగని సందడైంది..చిన్నాపెద్ద చిందేసింది..డప్పులతో దరువేసింది..ఆటైంది..పాటైంది..ఆనందాల బాటైంది. ఆహ్లాదానికి నెలవైంది..ఆధ్యాత్మికతకు కొలువైంది.**

హుస్సేన్‌సాగర్ తీరం మహాజన హోరమైంది. తొమ్మిది రోజులు పూజలందుకున్న గణనాథుడు వచ్చే ఏడాది మళ్లీ వస్తా అంటూ గంగ ఒడికి చేరుకున్నాడు. మంగళవారం గణేషుడి నిమజ్జనోత్స వాలకు తరలివచ్చిన భారీ భక్తజన సందోహంతో గ్రేటర్ రహదారు లు పోటెత్తాయి. అడుగడుగునా ఆనందదోహ్సహాలు వెల్లువెత్తాయి. 'జై బోలే గణపతి మహారాజ్‌కీ జై' అంటూ భక్తజనులు చేసిన నినా దాలతో ట్యాంక్‌బండ్, నెక్లెస్‌రోడ్డు పరిసరాలు హోరెత్తాయి. నగరం లోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన వైవిధ్యభరితమైన వినా యక మూర్తులతో గురువారం నాటి నిమజ్జనం వేడుకలు కన్నుల పండువగా కనిపించాయి. భక్తజనసంద్రమైంది. భక్తుల కేరింతలతో హోరెత్తింది. జైబోలో గణేష్ మహరాజ్‌కీ జై నినాదాలతో మార్మోగింది. వినాయక నిమజ్జన వేడుకలు నగరంలో కనుల పండు వగా జరిగాయి. మధ్యాహ్నం 1.37 గంటలకు ఖైరతాబాద్ మహా గణపతి నిమజ్జనోత్సవం ముగిసిన తర్వాత నగరంలోని వివిధ ప్రాం తాల నుంచి వినాయకల విగ్రహాలు ట్యాంక్‌బండ్‌కు వచ్చాయి. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే గణనాథులను తిలకించేందుకు భక్తు లు పెద్ద ఎత్తున ట్యాంక్‌బండ్‌కు తరలివచ్చారు.దీంతో నగరంలోని అన్ని రహదారులు ట్యాంక్‌బండ్ వైపు మళ్ళాయి. బషీర్‌బాగ్ నుంచి లిబర్టీ, ట్యాంక్‌బండ్, ఎన్టీఆర్ మార్గ్, నెక్లెస్‌రోడ్ ఖైతరాబాద్ ఫ్లైఓవ ర్ ప్రాంతమంతా కిక్కిరిసిపోయాయి. భజనలు, కీర్తనలు, కోలాటా లతో నగరమంతా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఆటు ట్యాంక్ బండ్ వైపు, ఇటు ఎన్టీఆర్ మార్గ్ వైపు ఏర్పాటు చేసిన 38 భారీ క్రేన్‌ల ద్వారా విగ్రహాలను నిమజ్జనం చేశారు. వైవిధ్య భరితమైన విగ్రహాలతో ట్యాంక్‌బండ్ శోభాయమానంగా కనిపించింది. బాలా పూర్ లడ్డూ వేలం మొదలు కావడంతో పాతబస్తీ నుంచి వచ్చే ప్రధాన యాత్ర ప్రారంభమైంది. బాలాపూర్ హనుమాన్ టెంపుల్ నుంచి ఉదయం ఊరేగింపు మొదలై గణేశ్ చౌక్ ఎడమ వైపు నుంచి డైమండ్ హోటల్, మైసమ్మకట్ట మీదుగా చంద్రాయణగుట్ట, చార్మి నార్, అప్జల్‌గంజ్, ఎంజే మార్కెట్, అబిడ్స్, బషీర్‌బాగ్, లిబర్టీ మీ దుగా బాలాపూర్ గణేశుడి శోభాయాత్ర జరిగింది. గతంలో కంటే ఈసారి ఖైరతాబాద్, బాలాపూర్ వినాయకుల విగ్రహాల నిమజ్జనం మధ్యాహ్నంలోగా పూర్తవడం గమనార్హం.మొత్తంగా ఒకట్రెండు విసా ద ఘటనలు మినహా నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా ముగిశాయి.

### వెల్లివిరిసిన సంస్కృతి..

ఖైరతాబాద్ మహా గణపతి నిమజ్జన వేడుకలు గురువారం ఉదయం 6.38 గంటలకు ఖైరతాబాద్ నుంచి మొదలైన శోభాయా త్ర మధ్యాహ్నంలోగా ఎన్టీఆర్ మార్గ్‌లోని 4వ నంబర్ వద్ద పూర్త య్యాయి. ఖైరతాబాద్, సెన్సేషన్ థియేటర్, రాజ్‌దూత్ చౌరస్తా, టెలిఫోన్ భవన్, సచివాలయం మీదుగా సాగిన శోభాయాత్రను తలి కించేందుకు భక్తులు భార్తీ ఎత్తున తరలివచ్చారు. మహాగణపతి విగ్రహంతో సెల్ఫీ తీసుకొనేందుకు జనం పోటీ పడ్డారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఒగ్గుడోలు, బోనాల ప్రదర్శనలు, కళాకారల ఆటాపా టలతో తెలంగాణ సంస్కృతి వెల్లివిరిసింది. నిమజ్జనం సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున తరలిరావడంతో తోపులాట జరిగింది. రద్దీని నియంత్రించేందుకు ఏర్పాటు చేసిన బారికేడ్‌లు కూలిపోయాయి. అబిడ్స్, సుల్తాన్‌బాజర్, లంగర్‌హౌస్, అత్తాపూర్, సికింద్రాబాద్, ఉప్పల్,రామంతాపూర్, అంబర్‌పేట తదితర ప్రాంతాల నుంచి విగ్ర హాలు తరలివచ్చాయి. పది అడుగులు ఆపై ఎత్తు ఉన్న విగ్రహాలను ట్యాంక్‌బండ్ వైపు మళ్లించారు. పది ఆడుగుల లోపు విగ్రహాలు ఎన్టీఆర్ మార్గ్, పివి మార్గ్‌లో నిమజ్జనం చేశారు. వీటితో పాటు నగరం శివారుల్లోని జలాశయాల్లో నిమజ్జనం కొనసాగింది.

### వెరైటీ గణపతులు..

వెరైటీ విగ్రహాలు శోభాయాత్రలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మూషికవాహనుడై, పద్మనాభుడై, యాదాద్రి ఆలయ అకృతి అలం కృతుడై, తిరుపతి వెంకటేశ్వర దేవస్థానం అలంకరణలో ఏర్పాటు చేసిన మండపాలు, విగ్రహాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. మరో వైపు పలు విగ్రహాలను కాషాయ జెండాలు, త్రివర్ణ పతాకాలతో అ లంకరించారు. వాట్సప్, ఫేస్‌బుక్, ట్విట్టర్, జీమెయిల్ వంటి సోష ల్ మీడియాను ప్రతిబింబించే విధంగా చిన్న విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి తీసుకొచ్చారు. ట్యాంక్‌బండ్, నెక్లెస్‌రోడ్డు ప్రాంతాల్లో యువత సందడి ఎక్కువగా కనిపించింది. మెట్రో రైళ్లు కిటకిట లాడాయి. ఖైరతాబాద్ మెట్రో స్టేషన్ ప్రయాణికుల రాకపోకలతో కి క్కిరిసిపోయింది. నిమజ్జనం సందర్భంగా ట్యాంక్‌బండ్, నెక్లెస్‌రో డ్డు, ఎన్టీఆర మార్గ్‌లో చిరువ్యాపారుల అమ్మకాలు జోరుగా సాగాయి.

## ఘనంగా విమోచన దినోత్సవం



పరేడ్ గ్రౌండ్‌లో అభివాదం తెలుపుతున్న కే oద్ర మంత్రి కిషన్ రెడ్డి

**కంటోన్మెంట్,సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:** తెలంగాణ విమోచన,హైదరాబాద్ విముక్తి దినోత ్సవ వేడుకలను పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వ సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో మంగళవారం సికింద్రా బాద్ పరేడ్ గ్రౌండ్‌లో హైదరాబాద్ విముక్తి దినోత ్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి, హోం సహాయ మంత్రి బండి సంజయ్‌లు ముఖ్య అతిథులుగా హాజరై పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆవిష్కరించారు. అదే విధంగా వల్లబాయ్ పటేల్ విగ్రహానికి కేంద్ర మంత్రులు పుష ్పగుచ్ఛాలు అందజేసి నివాళులర్పించారు. మంత్రి కిషన్ రెడ్డికి సైనిక దళాలు, పార మిలటరీ దళాలు గౌరవ వందనం చేశారు. తెలంగాణ సాంస్కృతిని చాటి చెప్పేందుకు మంగళవాయిధ్యాలు, సన్నాయి. మహిళల కోలాటం, మహిళల డప్పుల దరువు, చిరుతల భజన భక్తి గీతాలు,కొమ్ము కోయ నృత ్యం, బతుకమ్మ ఆటలు, బోనాలు, పోతరాజులు, శివసత్తుల విన్యాసాలు, లంబాడీ నృత్యాలు, డప్పు కళాకారులు, ముషాయి నృత్య కళ, దప్పుడోలు వంటి వివిధ రకాల కళాబృందాలు ప్రదర్శిం చాయి. అదే విధంగా స్వాతంత్ర ్య సమర యోధులను, నృత్య కళాకారులను తెలంగాణ విమోచన, హైదరాబాద్ విముక్తి ప్రాముఖ్యతపై విద్యార్థులు నిర్వహించిన వ్యాచరచన క్విజ్ పోటీలో ్ల పాల్గొన్న విద్యార్ధులకు కేంద్ర మంత్రుల చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందజేసి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజ్య సభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్, మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్, సి.ఆర్.పి.ఎఫ్ డైరెక్టర్ అనీష్, ఆర్.ఎస్.భట్టీ, కంటోన్మెంట్ బోర్డు అధ్యక్షుడు ప్రశాంత్ బాజ్‌పేయ్, కంటోన్మెంట్ బోర్డు సి.ఈఓ.మధుకర్ నాయక్, నామినేటెడ్ మెంబర్ జె.రామక్రిష్ణ, హెల్త్ సూప రిండెంట్ ఎం.దేవేందర్‌లతో పాటు బొల్లారం,తిరుమలగిరి, పికెట్ కేవి స్కూల్ విద్యార్థులు, బిజెపి నేత లు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

## చార్మినార్ దగ్గర తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం



చార్మినార్ వద్ద జరిగిన తెలంగాణ ప్రజా పాలన దినోత్సవంలో పాల్గొన్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు

**చార్మినార్,సెప్టెంబరు 17 ప్రభాతవార్త :**

హైదరాబాద్ విమోచన దినోత్సవం సందర్బంగా మంగళవారం చారిత్రక చార్మినార్ వద్ద పాతబస్తీ కాంగ్రెస్ నాయకులుతెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని నిర్వహిం చారు.టిపిసిసి కార్యదర్శి జి.కన్నయ్యలాల్ కాంగ్రెస్ నాయకులతో కలిసి జాతీయ పతాకాన్ని ఎగురు వేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు జి.ఆనంద్,ఓం ప్రకాష్ శర్మ,బహదూర్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి పులిపాటి రాజేష్ కుమార్(రాహుల్),నాయకులు ఆర్ అశోక్ రెడ్డి,జి.దినేష్ కుమార్, శ్యాంరావు ముదిరాజ్,మహ్మద్ వూద్‌బారీ ఖాన్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## బడంగ్‌పేట్ గణేష్ లడ్డూ ధర రూ.11.50 లక్షలు

### -వేలంలో దక్కించుకున్న సాధారణ కుటుంబం



వేలం లడ్డూతో గౌర సత్తయ్య కుటుంబం

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:** హైదరాబాద్ మహానగర శివార్లలోని బడంగ్‌పేట్ గ్రామంలో వినాయకుడి లడ్డూ వేలంలో రూ.11.50 లక్షలు పలికింది. బాలాపూర్‌కు ఆనుకొని ఈ గ్రామంలో కూడా లడ్డూ వేలాలు జోరుగా సాగుతుంటాయి. స్థానిక శ్రీ వీరాంజనేయ భక్త సమాజం ఆధ్వర్యంలో ప్రతిష్టించిన ప్రధాన గణేషుని లడ్డూను వేలంలో ఈ సారి ఓ సాధారణ కుటుంబం దక్కించుకోవడం విశేషం. గ్రామానికి చెందిన గౌర సత్తయ్య పేరిట ఆయన కుమారుడు గౌర సురేష్, మరో ఇద్దరు కుమా రులైన గౌర బీరప్ప, గౌర చంద్రయ్యల కుటుంబీకులు అందరి కంటే ఎక్కువ మొత్తంలో వేలం పాట పాడి లడ్డూను కైవసం చేసుకున్నారు. నిమజ్జన ఊరేగింపు సందర్భంగా భక్త సమాజం ఆధ్వర్యంలో గణపయ్య శోభాయాత్రను గ్రామ ప్రధాన రహదారుల గుండా నిర్వహించిన అనంతరం బస్టాండ్ లైబ్రరీ చౌరస్తా వద్ద వేలం నిర్వహించారు. సమాజం సభ్యుడు గుర్రం మల్లారెడ్డి నిర్వహించిన వేలం పాటలు క్షణాల్లో వేలలకు వేలు దాటి లక్షలకు చేరింది. చివరకు గౌర సత్తయ్య కుటుంబీకులు లడ్డూను 11.50 లక్షలకు పొందారు. అనంతరం నిర్వాహకులు వేలం విజేతను సన్మానించి లడ్డూను అందజేశారు.

### కార్యసిద్ధి కోసం లడ్డూను తీసుకున్నాం: గౌర సత్తయ్య

తలపెట్టిన ఓ కార్యం సిద్ధించడానికి బడంగ్‌పేట్ గణేషుని లడ్డూను వేలంలో లక్షలకు దక్కించుకున్నా మని వేలం విజేత కుటుంబానికి చెందిన పెద్ద గౌర సత్తయ్య తెలిపారు. కుటుంబ సభ్యులతో కలిసి లడ్డూకు ఇంట్లో పూజలు నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఇంటి అభివృద్ధి కోసం ముఖ్యమైన కార్యాన్ని తలపెట్టామనీ అయితే అది నెరవేరాలనే కోరికతో లడ్డూను తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు.

# భళారే బాలాపూర్ బొజ్జ గణపయ్య లడ్డు!



శంకర్‌రెడ్డికి లడ్డూను అందజేస్తున్న బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి

**-రూ.30.01 లక్షలు పలికిన వైనం -దక్కించుకున్న గ్రామస్తుడు కొలన్ శంకర్‌రెడ్డి**

**-లడ్డూను ప్రధాని మోడీకి అందజేస్తామన్న వేలం విజేత**

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:**

హైదరాబాద్ నగర శివార్లలోని బాలాపూర్ గ్రామ స్తుల అచంచల భక్తి విశ్వాసాలకు మారుపేరుగా నిలిచి కొలిచే భక్తుల పాలిట కొంగు బంగారమైన గజానుని చేతిలోని లడ్డూ వేలంలో రికార్డు స్థాయిలో రూ.30.01 లక్షలకు పలికింది. గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా తొమ్మిది రోజుల పాటు లక్షలాది మంది భక్త జనులు, పలువురు ప్రముఖులచే విశేష పూజలందుకున్న విఘ్నేశ్వరు డి లడ్డూను ఈ సారి బాలాపూర్ గ్రామస్తుడైన తెలంగాణ రాష్ట్ర బిజెపి కార్య వర్గ సభ్యుడు, బండ్లగూడ ఖాల్సా సింగిల్ విండో మాజీ ఛైర్మన్ కొలన్ శంకర్‌రెడ్డి దక్కించుకున్నారు. వేలంలో అందరి కంటే అత్యధి.కంగా పాట పాడిన ఆయన ముప్పయి లక్షల వెయ్యి రూపాయలకు ప్రతిష్టా త్మక లడ్డూను కైవసం చేసుకున్నారు. బాలాపూర్ లో లడ్డూ వేలం పాట ప్రారంభమైన 1994వ సంవత్సరం నుండి కనీవినీ ఎరగని రీతిలో మూ డు పదుల లక్షలు దాటడం విశేషం. మొదటి సారి వేలంలో రూ.450 పలికిన లడ్డూ ప్రతి సంవత్స రం ఇంతింతితై వటుడింతమై అన్న చందాన వేల లకు వేలు దాటి లక్షలకు లక్షలు పలుకుతుండడం గమనార్హం. నిమజ్జనోత్సవం సందర్భంగా ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సారి కూడా తెల్లవా రు జామునే బాలాపూర్ గణపతికి ఉత్సవ సమితి వారు తుది పూజలు నిర్వహించి శోభాయాత్రను ప్రారంభించారు. అనంతరం బొజ్జ గణపయ్యను గ్రామ పుర ప్రధాన వీధుల గుండా భక్తి భజన పాటల మధ్య అశేష భక్త జన సందోహం మధ్య వైభవంగా ఊరేగించారు. ఆ తర్వాత ఊరేగింపు గ్రామ బొడ్రాయి వద్దకు రాగానే అప్పటికే అక్కడ వేచి ఉన్న ప్రముఖులు మాజీ మంత్రి, స్థానిక మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, రంగారెడ్డి జడ్పీ మాజీ ఛైర్మన్ డాక్టర్ తీగల అనితారెడ్డి, బడం గ్‌పేట్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, టిపిసిసి కార్యదర్శి, కాంటెస్టెడ్ ఎమ్మెల్యే యెల్మేటి అమరేందర్‌రెడ్డి, డిసిసిబి మాజీ ఛైర్మన్ సింగిరెడ్డి పెంటారెడ్డిలతో పాటు పలువురు గ్రామ ముఖ్యు లు, వేలాది భక్తుల సమక్షంలో లడ్డూ వేలం పాట ను వంగేటి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. రూ. 1,116లతో ప్రారంభమైన ఈ వేలంలో లడ్డూను దకి ్కంచుకోవడానికి చాలా మంది పోటీ పడ్డారు. చివరకు 30.01 లక్షలకు గ్రామస్తుడు శంకర్‌రెడ్డి వేలం విజేతగా నిలవగా ఉత్సవ సమితి అధ్యక్షు డు కళ్లెం నిరంజన్‌రెడ్డి ఆయనను సన్మానించి ల డ్డూను అందజేశారు.

### లడ్డూను ప్రధాని మోడీకి అందజేస్తా: శంకర్‌రెడ్డి

వేలంలో దక్కించుకున్న బాలాపూర్ గణేష్ లడ్డూ ను రెండు భాగాలుగా చేసి ఒక భాగాన్ని దేశ ప్రజ ల కోసం అంకితభావంతో పని చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీకి మరొక భాగాన్ని బంధు, మిత్రుల కు, ప్రజల కోసం పని చేస్తున్న వారికి పంచుతా నని వేలం విజేత శంకర్‌రెడ్డి వెల్లడించారు. గ్రామ ఆనవాయితీ ప్రకారం వేలం అనంతరం లడ్డూను గతంలో వేలాల డబ్బులతో నిర్మించిన ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ తన సతీమణి, కుమారుడు, కూతురు ప్రోత్సాహంతోనే లడ్డూను వేలంలో దక్కించుకున్నానని తెలిపారు. లడ్డూ కోసం గతంలో నాలుగు సార్లు వేలంలో పోటీ పడ్డాననీ అయితే ఈ సారి లడ్డూను కైవసం చేసుకోవడం అదృష్టంగా భావిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, ఎంపిలు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, డికె అరుణ, ఈటెల రాజేందర్‌లతో మోడీని కలిసి లడ్డూను అందజేస్తానని ఆయన ప్రకటించారు.

## వాహనం నుంచి కిందపడి యువతి మృతి

**సైఫాబాద్, సెప్టెంబరు 17 ప్రభాతవార్త:** గణేష్ నిజమజ్జనానికి వెళుతున్న ఒక యువతి టస్కర్ వాహ నంపై నుంచి కిందపడి తీవ్రమైన గాయాలతో చికిత్సపొందుతూ మృతి చెందిన సంఘటన నారాయణ గూడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఈ నెల 15వ తేదీన ఎల్‌బినగర్‌కు చెందిన తండ్రి, కూతురు మహేందర్, పూజిత వినాయకుడ్ని నిమజ్జనం చేసేందుకు టస్కర్ వాహనంలో వెళుతుండగా హిమాయ త్‌నగర్ వై జంక్షన్ వద్ద మహేందర్ టస్కర్ వాహనం నుంచి కిందకి దూకేందుకు ప్రయత్నించారు. ఆయన కాలు జారడంతో ప్రక్కనే ఉన్న కూతురు పూజిత తన తండ్రిని రక్షించేందుకు వాహనం నుంచి కిం దకు దూకడంతో వాహనం చక్రాల నుంచి ప్రమాదవ శాత్తు కిందపడి తీవ్రమైన గాయాలకు గురైంది. దీంతో ఆమెను స్థానికులు చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఆమె చికత్స పొందుతూ సోమ వారం మృతి చెందారు. ఈ కేసును నారాయణగూడ పోలీస్ స్టేషన్ సిఐ చంద్రశేఖర్ దర్యాప్తు చేస్తున్నారు.

## సబితారెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ తల్లికి క్షీరాభిషేకం



తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేయించిన సబితా ఇంద్రారెడ్డి

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీ అధిష్టానవర్గం ఇచ్చిన పిలుపు మేరకు మంగళవారం మహేశ్వరం నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే, మాజీ మంత్రి పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మీర్‌పేట్ కార్పొరేషన్ జిల్లెలగూడ చందన చెరువు కట్టపై ఉన్న తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆమె బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో అభిషేకించారు. అంతకు ముందు జిల్లెలగూడ ఆర్‌సిఐ రోడ్డులోని తన క్యాంపు కార్యాలయంపై జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమాల్లో మేయర్ ముడావత్ దుర్గ దీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, కార్పొరేటర్ అర్కల భూపాల్‌రెడ్డి, పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్‌రెడ్డి, రామిడి రాంరెడ్డి, దిండు భూపేష్‌గౌడ్, పోరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, స్నేహలత, హనుమంతరావు, రామిడి తూఫాన్‌రెడ్డి పాల్గొన్నారు.

## బడంగ్‌పేట్‌లో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం



జాతీయ జెండాను ఎగురవేసిన మేయర్ పారిజాత

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:** తెలంగాణలో ప్రజాస్వామ్యం ప్రారంభమైన దినోత్సవాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన పిలుపు మేరకు మంగళవారం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ప్రజాపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి కార్పొరేషన్ కార్యాలయంపై జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ జి.రఘు, కార్పొరేటర్లు పెద్దబావి శ్రీనివాస్‌రెడ్డి, పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, సానిటరీ ఇన్స్‌పెక్టర్ వంకాయల యాదగిరి, వివిధ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

## మెగాసిటీ విద్యార్థి ఆంజిల్ మిరియంకు సన్మానం



క్రీడల్లో ప్రతిభ చూపుతున్న ఆంజిల్ మిరియంను సనా ్మనిస్తున్న శక్తినగర్ కాలనీ సంక్షేమ సంఘం

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:** ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్‌లో జరిగే జాతీయ స్థాయి రోల్ బాల్ పోటీలకు, ఢిల్లీలో జాతీయ స్థాయి ఐస్ స్కేటింగ్ పోటీలకు రాష్ట్రం తరపున ఎంపికైన జిల్లెలగూడ మెగాసిటీ గ్రామర్ స్కూల్‌కు చెందిన విద్యార్థిని డి.ఆంజిల్ మిరియంను మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని జిల్లెలగూడ శక్తినగర్ కాలనీ సంక్షేమ సంఘం ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా కాలనీ గౌరవ అధ్యక్షుడు బి.సుధాకర్‌రెడ్డి, అధ్యక్షుడు దామోదర్‌రెడ్డిలు ఆంజిల్ మిరియంను శాలువాతో సన్మానించి అభినందించారు. మిరియం క్రీడల్లో విజయాలు సాధించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంఘం నాయకులు పిచ్చిరెడ్డి, వినోద్, రాజలింగం, కిశోర్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## కెనడాలో మృతి చెందిన ప్రణీత్ కుటుంబానికి సబితారెడ్డి పరామర్శ



ప్రణీత్ తల్లిని పరామర్శిస్తున్న సబితా ఇంద్రారెడ్డి

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:** కెనడాలో ఉన్నత విద్యాభ్యాసం కోసం వెళ్ళి అక్కడ మృత్యువు ఒడిలోకి చేరిన మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఓల్డ్ బాలాజీనగర్‌కు చెందిన విద్యార్థి అడప ప్రణీత్ కుటుంబాన్ని మంగళవారం మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పరామర్శించారు. ఓల్డ్ బాలాజీనగర్ కాలనీ నివాసి, సీనియర్ బిఆర్ఎస్ నాయకుడైన అడప రవి రెండవ కుమారుడైన ప్రణీత్ కెనడాలోని టొరంటోలో పుట్టిన రోజు వేడుకలు జరుపుకునే క్రమంలో అక్కడి లేక్‌లో మృతి చెందిన సంగతి తెలిసిందే. అయితే సమాచారం తెలిసిన సబితారెడ్డి మంగళవారం కాలనీకి వెళ్ళి అడప రవి, ఆయన భార్య సునీతలను కలిసి ఓదార్చారు. ఈ సందర్భంగా ఆమె అప్పటికప్పుడు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌తో ఫోన్‌లో మాట్లాడి ప్రణీత్ మృతదేహం త్వరితగతిన స్వస్థలానికి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు వారు సానుకూలంగా స్పందించారు.

## చైతన్యనగర్‌లో గణనాధుడి లడ్డూలు దక్కించుకున్న భక్తులు



చైతన్యనగర్‌లో పెద్ద లడ్డూను దక్కించుకున్న శైలజ రెడ్డి

**సైదాబాద్, సెప్టెంబరు 17 ప్రభాతవార్త:** బిఎన్‌రెడ్డి డివిజన్ చైతన్యనగర్‌లోని శ్రీ షిర్డీ సాయిబాబా మందిరంలో కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాధుడి వద్ద పూజలందుకున్న పెద్ద లడ్డూను తిప్పర్తి శైలజ రెడ్డి రూ.85 వేలకు దక్కించుకున్నారు. చిన్న లడ్డూను సాయిబాబా దేవాలయ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి రాంరెడ్డి రూ.46 వేలకు దక్కించుకున్నారు. పంచె, కండువాను రూ.27 వేలకు దెంది విజయవర్ధన్‌రెడ్డి దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జలందర్‌రెడ్డి,మాజీ అధ్యక్షుడు భూపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

# ఘనంగా గణేష్ నిమజ్జనాలు



లక్ష్మీనగర్‌కాలనీలో వేలంపాటలో రూ.1.05 లక్షలకు లడ్డు దక్కించుకున్న కాలనీ సంక్షేమ సంఘం ప్రధానకార్యదర్శి మందుల శ్రీధర్‌రాజు దంపతులు



హనుమాన్‌నగర్ యూత్ అసోసియేషన్ గణేష్ లడ్డూను రూ.1.93 లక్షలకు గొల్ల శ్రీనివాస్‌చౌదరి దక్కించుకోగా అతనికి లడ్డు అందజేస్తున్న రెడ్డి సంఘం రాష్ట్ర కన్వీనర్ బద్దూరి వెంకటేశ్వర్‌రెడ్డి



గణేష్ విగ్రహ నిమజ్జనోత్సవంలో పాల్గొన్న డాక్టర్స్ కాలనీ ప్రధానకార్యదర్శి వక్కలంక శ్రీనివాస్‌రావు, మమత, సరిత, నిత్య, సునీత, సీత, సంధ్య



ఎల్బీనగర్ మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ లింగాల నాగేశ్వర్‌రావును సన్మానిస్తున్న గణపతి మండపనిరోహకులు



కొత్తపేట డివిటి మార్కెట్లో గణేష్ లడ్డూను రూ.2.01 జెల్లా చంద్రశేఖర్ దక్కించుకోగా ఆయనకు లడ్డు అందజేస్తున్న అధ్యక్షుడు కైరంకొండ ధనుంజయ్ నేత



శ్రీరామలింగేశ్వర కాలనీలో శ్రీరామ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో రూ.85 లక్షలకు లడ్డు తగ్గించుకున్న బాకారం లక్ష్మీనారాయణ దంపతులు



ముసారాంబాగ్‌లో వక్రతుండ వినాయక, దాండియా ఉత్సవ సమితి ఆధ్వర్యంలో గణేష్ విగ్రహాన్ని నిర్వాహకులు సాయిరాఘవేంద్రరావు పర్యవేక్షణలో మేలతాళాల నడుమ నిమజ్జనానికి తరలించారు. ఈ కార్యక్రమంలో కృష్ణమీనన్, హేమంత్, చైన్‌సింగ్, వంశీ, శ్రీకాంత్



మూసారంబాగ్ యువశక్తి నిర్వాహకులు గౌర విజయకాంత్, భరత్‌లు ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాన్ని నిమజ్జనానికి తరలిస్తున్న దృశ్యం



గణేష్ లడ్డును వేలంపాటలో రూ.4,01,116 లకు దక్కించుకున్న నందారెడ్డి



బాలాపూర్‌లో లడ్డూ వేలాన్ని తిలకిస్తున్న మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ జడ్పీ ఛైర్‌పర్సన్ అనితారెడ్డి, మేయర్ పారిజాత తదితరులు



బాలాపూర్ గ్రామంలో గణేషుని శోభాయాత్ర నిర్వహిస్తున్న దృశ్యం



ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి స్వాగత వేదిక వద్ద ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఉత్సవ సమితి నేతలు

## విద్యార్థులు క్రీడల్లో రాణించాలి : ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

**తుర్కయంజాల్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:** విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు కూడా ఎంతో ముఖ్యమైని ఇబ్రాహింపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటి పరిధి తొర్రూర్‌లో నిర్వహించిన టిపిఎల్ విజేతలకు మల్‌రెడ్డి రంగా రెడ్డి బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గత పాలకులు క్రీడలను నిర్లక్ష్యం చేశారని అందువల్ల గ్రామీణ యువతీయువకులు ఆటలకు దూరమయ్యారని పేర్కొన్నారు. ఇటీవల అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి పాలనలో క్రీడలకు అధిక ప్రాధాన్యతనిస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా క్రీడా మైదానాల ఏర్పాటుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. విద్యార్థులకు ఆటలు, చదువు విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం చూస్తుందన్నారు. కేసీఆర్ హయాంలో ఎల్‌బినగర్ ఇండోర్ స్టేడియం భ్రష్టుపట్టిపోయిందన్నారు. కేవలం శుభకార్యాలకే అది వినియోగిస్తున్నారని ఆరోపించారు. ఈ స్టేడియాన్ని మళ్లి వాడుకలోకి తెచ్చే విదంగా చూస్తామని చెప్పారు. స్టేడియం మరమ్మత్తు నిమిత్తం ప్రభుత్వం రూ. 50 కోట్లు మంజూరు చేసిందన్నారు. తొర్రూర్‌లో క్రీడా మైదానం ఏర్పాటుకు స్థలం చూడాలని అధికారులను ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ఆదేశించారు. అనంతరం రాష్ట్ర రోడ్ల కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో నైపుణ్యాన్ని చాటుకోవాలని సూచించారు. విద్యార్థుల్లో దాగివున్న టాలెంట్‌ను వెలికి తీసేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. టీపీఎల్ విన్నర్ సంరెడ్డి ఓంకార్ రెడ్డికి చెందిన స్పార్టన్స్‌కు రూ. 1.11లక్షలు, రన్నరప్ వంగేటి నరేందర్ రెడ్డి టీమ్‌కు రూ. 50,055 లను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ నక్క శివలింగం గౌడ్, సోలిపురం వెంటరామిరెడ్డి, వంగేటి గోపాల్ రెడ్డి, డి.రాజుగుప్తా, శ్రీపాల్ రెడ్డి, గ్రామ యువకులు, టోర్న మెంట్ నిర్వాహకులు పాల్గొన్నారు.



గెలుపొందిన జట్టుకు చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, మల్‌రెడ్డి రాంరెడ్డి

## భాగ్యనగర్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో గణనాధులకు స్వాగతం

**ఉప్పల్, సెప్టెంబరు 17 ప్రభాతవార్త :** భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఉప్పల్ శాఖ కన్వీనర్ నామ శ్రవణ్ ఆధ్వర్యంలో ఉప్పల్ చౌరస్తాలో గురువారం భాగ్యనగర్ ఉత్సవ కమిటి నేతలు భారీ స్వాగత వేదిక ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్వాగత వేదిక నుంచి పలువురు ఉత్సవ కమిటి నేతలు గణనాధులకు భారీ ఎత్తున స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్ వీఎస్ఎస్ ప్రభాకర్,బిజెపి నాయకులు శామీర్‌పేట ధర్మారెడ్డి, మహంకాళి లక్ష్మన్, జి.శ్రీనివాస శర్మ, రావుల బాలకృష్ణగౌడ్, బొంగు రమేష్‌గౌడ్, డా.శిల్పారెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు కొల్లు బాలరాజు, భాగ్యనగర్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి డా.భగవంత్‌రావు, శశిదర్, జోనల్ ఇంచార్జీ బుచ్చిరెడ్డి, కందికంటి అశోక్‌గౌడ్, ఉత్సవ సమితి అసెంబ్లీ కన్వీనర్ రెవల్లి రాజు, ఇంచార్జీ మారె న్ని పణీందర్, సీనియర్ నేతలు యు.బల్వంతాచారి, సుమన్‌శర్మ, తెల్కల మోహన్‌రెడ్డి, మేకల హనుమంతరెడ్డి,ఆనంద నరసింహారెడ్డి, తీగ విఠల్‌రావు, నాని నాగరాజుగౌడ్,శ్రీధర్‌గుప్త, నారు శ్రవణ్, రెడ్డిగారి దేవేందర్‌రెడ్డి, రాజేందర్‌గౌడ్, నర్సింగ్, ప్రకాష్ తదితరులు పాల్గొని గణనాధులకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ ఉత్సవ కమిటి నాయకులు క ంది వినోద్, తీగ విఠల్‌రావు, సంతోష్, అఖిలేష్, ఉదయ్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిక్కునాయక్ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతో ఆకట్టుకున్నాయి. వివిధ ప్రాంతాల నుంచి భారీ ఎత్తున పార్టీల నేతలు, స్థానికులు పాల్గొన్నారు.

**రామంతాపూర్‌లో..**

రామంతాపూర్‌లోని పలు ప్రాంతాల్లోని గణనాధులు భారీ ఎత్తున నిమజ్జనోత్సవానికి ర్యాలీగా తరలివెళ్లాయి. రామంతాపూర్ గణేశుష్ ఉత్సవ సమితి నిర్వహకులు తిండేరు హనుమంతరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ఎంపి ఈటల రాజేందర్, మాజీ బేతి సుభాష్‌రెడ్డితోపాటు, ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి గాదె నాగరాజు, సలహాదారులు మాలకొండారెడ్డి, కన్వీనర్ సోమ శ్రీనివాస్, కో కన్వీనర్ కొత్తపల్లి రమేష్, మేకపోతుల రమేష్, ఎం.రామరావు, శివాజీ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు వార్ల బాలరాజు, వీరారెడ్డి, కులకర్ణి, కోఆర్డినేటర్లు తిండేరు సురేఖ, స్రవంతి, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు. రామంతాపూర్ ఆర్య వైశ్య సంఘం, గౌడ సంఘం, వీరశైవ లింగాయత్ సంస్థ నేతలు అన్నదానం చేశారు.

**చిలుకానగర్‌లో :** భాగ్యనగర్ ఉత్సవ సమితి చిలుకానగర్ శాఖ ఆధ్వర్యంలో సర్వే ఆఫ్ ఇండియా వద్ద స్వాగత వేదిక ఏర్పాటు చేశారు. ఉత్సవ సమితి అధ్యక్షుడు రామరాజు యాదవ్, జగదీష్ జోషి, అరగంటి రాజేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వాగత వేదిక వద్ద మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు, బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్, గోనె అంజయ్య, పర్వేష్‌సింగ్, సుమన్‌శర్మ, తెలంగాణ సంపత్, అజయ్‌గుప్త తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.



భాగ్యనగర్ ఉత్సవ సమితి వేదిక వద్ద నుంచి గణనాధులకు స్వాగతం పలుకుతున్న ఎంపి ఈటల రాజేందర్, తిండేరు హన్మంతరావు తదితరులు

## అమరుల త్యాగాలను భవిష్యతరాల ముందుంచేందుకే వారోత్సవాలు



తెలంగాణ సాయుధపోరాట అమరులకు నివాళులర్పిస్తున్న నాయకులు

**హయత్‌నగర్, సెప్టెంబరు 17 ప్రభాతవార్త:** బీజేపీ రాజకీయ లబ్ధిపొందేందుకు మతోన్మాదంతో తెలంగాణ సాయుధ పోరా చరిత్రను వక్రీకరిస్తోందని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు ఈ.టి.నర్సింహ మండిపడ్డారు. పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ కుంట్లూర్ గ్రామం రావినారాయణరెడ్డి కాలనీలో పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ సాయుధ పోరాట 76వ వార్షికోత్సవ ముగింపు సభను నిర్వహించారు. ఈసందర్భంగా జాతీయ పతాకాన్ని, పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాల్మాకుల జంగయ్య, రవీంద్రాచారి,నాయకులు పానుగంటి పర్వతాలు, పల్లెనర్సింహ, సామిడి శేఖర్‌రెడ్డి, పబ్బతి లక్ష్మణ్, హరిసింగ్‌నాయక్, వేణుగోపాలచారి, నర్సింహ, నవనీత, తోకల రాంరెడ్డి పాల్గొన్నారు.

## రామంతాపూర్‌లో రికార్డు స్థాయిలో లడ్డూ వేలం



లడ్డూ దక్కించుకున్న గరిక శివానంద్, బండారు వెంకట్రావ్ తదితరులు

**ఉప్పల్, సెప్టెంబరు 17 ప్రభాతవార్త :** రామంతాపూర్‌లోని శ్రీ లక్ష్మి గణపతి ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద లడ్డూ వేలం పాట రికార్డు స్థాయిలో జరిగింది. ఉత్సవ సమితి అధ్యక్షుడు బండారు వెంకట్రావ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గణేష్ లడ్డూను రామంతాపూర్ నేత గరిక శివానంద్ రూ.6లక్షల 80వేలకు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో బండారు వెంకట్రావ్ మాట్లాడుతూ గత 31 సంవత్సరాలుగా వినాయక చవితి ఉత్సవాలు విజయవంతంగా సాగుతున్నాయని, 11 రోజుల పాటు విశేష పూజలు అందుకుని లడ్డూ వేలం నిర్వహించినట్లు తెలిపారు. గరిక శివానంద్ మాట్లాడుతూ లడ్డూ దక్కించుకోవడం అభినందనీయమన్నారు. లక్ష్మి గణపతి అసోసియేషన్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉత్సవ సమితి సభ్యులు పాల్గొన్నారు.

### తెలంగాణ అస్తిత్వం కాపాడుకుందాం : బిఆర్ఎస్

**ఎల్.బి.నగర్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రజల అస్థిత్వపు ఆత్మ గౌరవ ప్రతీకైనా తెలంగాణ తల్లి విగ్రహం ఉండాల్సిన చోట కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్‌గాంధీ విగ్రహం ఏర్పాటు చేయడం సిగ్గుమాలిన చర్యఅని చైతన్యపురి డివిజన్ మాజీ కార్పొరేటర్ జిన్నారం విట్టల్‌రెడ్డి, అధ్యక్షులు తోట మహేష్‌యాదవ్ పేర్కొన్నారు.చైతన్యపురి ప్రభాత్ నగర్‌లోని తెలంగాణ తల్లి విగ్రహానికి వారు మంగళవారం పాలాభిషేకం చేసి, పూలమాల వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూసెక్రటేరియట్, అమరజ్యోతి మధ్య తెలంగాణ తల్లి ఉండాలని ప్రతి తెలంగాణ పౌరుడి ఆకాంక్ష, అలాంటిచోట కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్‌గాంధీ విగ్రహం పెట్టి తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసి గాయపరిచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణను మళ్ళీ ఢిల్లీకి గులాం అంటూ బానిసలుగా మార్చేందుకు కాంగ్రెస్ కుట్ర చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్.చంద్రశేఖర్‌రెడ్డి, జయశ్రీ, పవన్, రమణారెడ్డి, వీరన్నయాదవ్ గట్టు శ్రీనివాస్, సంతోష్, ప్రవీణ్‌చారి, రవియాదవ్, విజయ్ పాల్గొన్నారు.



హైదరాబాద్ విమోచన దినోత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్ బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి, బిజెపి అధ్యక్షుడు దాసరి జయప్రకాష్, ఏనుగు శ్రీధర్‌రెడ్డి

## గంగమ్మ ఒడికి తరలివెళ్లిన గణనాధులు



చంపాపేటలో గణనాధులకు స్వాగతం పలుకుతున్న సామ సుందర్‌రెడ్డి

**సైదాబాద్, సెప్టెంబరు 17 ప్రభాతవార్త:** వినాయక నవరాత్రుల సందర్భంగా వాడ వాడలా పూజలందుకున్న గణనాధుడు మంగళవారం గంగమ్మ ఒడికి తరలివెళ్లారు. చంపాపేట, సైదాబాద్, కర్మన్ ఘాట్, బైరామల్‌గూడ మెయిన్ రోడ్లపై స్వాగత వేదికలు ఏర్పాటు చేసి నిమజ్జనానికి తరలివెళ్తున్న గణనాధులకు స్వాగతం పలికారు. చంపాపేటలో యాకుత్‌పుర నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంఛార్జి సామ సుందర్‌రెడ్డి స్వాగత వేదికను ఏర్పాటు చేసి పులిహోర ప్రసాదాన్ని పంపిణీ చేశారు. కర్మన్‌ఘాట్ చౌరస్తాలో వాటర్‌వర్క్స్ అధికారులు టెంటును ఏర్పాటు చేసి భక్తులకు త్రాగునీటిని పంపిణీ చేశారు. వినాయకుడిని నిమజ్జనానికి తరలించే ముందు మండపాల నిర్వాహకులు గణనాధుడి లడ్డూల వేలం నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి వినాయక నిమజ్జనంలో పాల్గొన్నారు.

## ఐఎస్ సదన్‌లో తెలంగాణా విమోచన దినోత్సవం

**సైదాబాద్, సెప్టెంబరు 17 ప్రభాతవార్త:** తెలంగాణా విమోచన దినోత్సవం సందర్భంగా నాగార్జున కాలనీ శివాజీ చౌక్ వద్ద ఐఎస్ సదన్ డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి జాతీయ జండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నియంతృత్వ నిజాం నుంచి తెలంగాణకు విమోచనం లభించిన రోజని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బిజెపి అధ్యక్షుడు గిరిధర్‌రెడ్డి, బొమ్మల ప్రశాంత్, వెంకట్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, విశాల్ తదితరులు పాల్గొన్నారు.

## చంపాపేటలో ప్రజా పాలన దినోత్సవం

**సైదాబాద్, సెప్టెంబరు 17 ప్రభాతవార్త:** ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా చంపాపేట డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దాచంపల్లి శ్రీపాల్‌రెడ్డి జాతీయ జండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమానికి పాటు పడుతూ ప్రజా పాలనను అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బద్రినాథ్, కిరణ్, శివ, చింటు, గణేష్, వెంకటేష్ పాల్గొన్నారు.

## గణనాధులకు ఘన స్వాగతం



వేదికపై మాట్లాడుతున్న భాస్కర్‌రెడ్డి

**ఎల్.బి.నగర్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:** కొత్తపేట చౌరస్తాలో గణేష్ నిమజ్జనం ఉత్సవ కమిటీ అధ్యక్షుడు పున్న గణేష్ ఆధ్వర్యంలో గణపతులకు పూలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ సభ్యుడు దేప భాస్కర్ రెడ్డి, ఎమ్మెల్సీ బొగారపు దయానంద్ గుప్తా, కార్పొరేటర్లు పవన్ కుమార్, ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. స్వాగత వేదిక వద్ద కళాకారుల బృందం ఆటపాటలతో అలరింపజేశారు. భక్తులకు ప్రసాదం, మంచినీరు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు పున్న గణేష్ నేత, అధ్యక్షుడు బండి మధు, కాసారం లక్ష్మి నారాయణ, ఎన్ఎస్ యుఐ శివ, రాజు యాదవ్, జగన్ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ నాయకోటి పవన్‌కుమార్, జిల్లా బిజెపి అధికార ప్రతినిధి ఎలిమినేటి జంగారెడ్డి, మంచి రాజేష్, కొత్త తిరుమల, తోట మహేందర్‌యాదవ్, గట్టు మహేష్, యాదయ్య,లావణ్య, చందు